ప్రకాశం జిల్లా తేది:29.10.2024

అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించు.... నిండు ప్రాణాన్ని నిలుపు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ గారు

పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు , శాంతి భద్రతల రక్షణకై పోలీసులు రక్తాన్ని చిందిస్తారు... సమాజ శ్రేయస్సు కొరకు రక్తం అందిస్తారు: జిల్లా ఎస్పీ గారు

సమాజ శ్రేయస్సు కొరకు మనమంతా రక్తదానం చేయుటలో ముందుండాలి: జిల్లా ఎస్పీ గారు

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (రిమ్స్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కిమ్స్ బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మంగళవారం ఎస్పీ గారు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్ధులు మరియు ప్రజలు సుమారు 500 మంది వచ్చి రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, రక్షణ, శాంతియుత వాతావరణానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో అన్ని సబ్- డివిజన్ల పరిధిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రోడ్డు ప్రమాదాలు, కాన్పులు, ప్రాణాంతకరమైన వ్యాధులు మరియు ఇతర ప్రాణాపాయస్థితిలో సరైన సమయానికి రక్తం లభించక చాలా మంది మరణిస్తున్నారని, అందువల్ల అత్యవసర సమయాల్లో మనం రక్తదానం చేస్తే ప్రాణ దానం చేసినట్లేనని, కావున సమాజ శ్రేయస్సు కొరకు మనమంతా రక్తదానం చేయుటలో ముందుండాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసే విషయంలో ఎలాంటి అపోహలు తారతమ్యాలు పడకుండా ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయుట మంచిదని తెలిపారు.

పోలీసులు వారి విధి నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణ, సమాజ శ్రేయస్సు కొరకు రక్తాన్ని చిందిస్తారని, ప్రజలు ప్రాణాపాయస్థితిలో ఉన్నపుడు పోలీసు అధికారులు, సిబ్బంది మేము ఉన్నామని భరోసా కల్పిస్తూ తమ రక్తం అందిస్తారని, సేవాతత్పరత, త్యాగ గుణం, దృఢ సంకల్పంతో రక్తదానం చేయడమే కాకుండా ప్రజలకు బ్లడ్ డొనేషన్ ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించి రక్త దానం చేయించుట అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలకు జిల్లా ఎస్పీ గారు ఫ్రూట్ జ్యూస్ మరియు బిస్కెట్లను అందజేసారు. సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలను జిల్లా ఎస్పీ గారు అభినందించి, సర్టిఫికేట్ లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ASP (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, AR ASP అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, డాక్టర్లు సుబ్బారావు, లియాహుల్లాన్, సింధూర, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్

టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.











